

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

గురువారం । 28 । మే । 2026






# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారం

- జిల్లాలో ఒకే రోజు 2700 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- గంభీరావుపేటలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభించిన కలెక్టర్

**రాజన్నసిరిసిల్ల, అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఇండ్లు లేని మిగతా 2లో..

- ఇసుక లారీలతో ధాన్యం తరలించండి
- కాంగ్రెస్, బీజేపీలపై హరీశ్ రావు ధ్వజం
- క్వింటాల్‌కు 5 కిలోల తరుగు
- 80% కొనుగోళ్లు పూర్తయ్యాయన్న సీఎం మాటలు అబద్ధం.. ఇంకా కల్లాల్లోనే ధాన్యం



# తడిసిన ప్రతి గింజను కొనాలి

**సిద్దిపేట, అక్షిత బ్యూరో:** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంతో పాటు గోనపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడుతున్న రైతులకు ధైర్యం చెప్పిన ఆయన.. ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనుగోలు చేయకపోవడం వల్లే రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల సమస్యలను మిగతా 2లో..

## రైతులకు ఇబ్బందులు

# తలెత్తొద్దు

- ధాన్యం తరలింపు వేగవంతం
- అదనపు లారీలు, ట్రాక్టర్లతో
- తడిసిన ధాన్యాన్ని పారా బాయిల్డ్ మిల్లులకు తరలింపు



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** యాసంగి 2025-26 సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా మరియు మిల్లులకు తరలింపు ప్రక్రియను జిల్లా యంత్రాంగం వేగవంతంగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం కురిసిన అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల పరిధిలో సుమారు 564 మెట్రిక్ టన్నుల మిగతా 2లో..






# సంస్కృతి ప్రతిబింబించాలి

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి : కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు జిల్లా కేంద్రంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న వేడుకలకు సీటింగ్ ఏర్పాట్లు, ఇతర అన్ని కార్యక్రమాలు ప్రోటోకాల్‌కు అనుగుణంగా పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలందరికీ తగిన వసతులు సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు.

జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, నిర్వహణపై కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సాయంత్రం జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగాచేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రతిబింబించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు మిగతా 2లో..



# రైతుల అరిగోస చలించిన సింగిరెడ్డి

- తడిసి మొలకెత్తిన వరి ధాన్యం
- సన్నాలకు బోనస్ అంటే ఆశపడి మోసపోయిన రైతాంగం
- కలెక్టర్‌కు ఫోన్ ద్వారా రైతుల అగచాట్లు అరిగోస తెలిపిన మాజీ మంత్రి
- తడిసిన ప్రతిగింజా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి
- తడిసిన దాన్యాన్ని పరిశీలించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** తడిసి, మొలకెత్తిన వరి ధాన్యం చూసి మాజీ మంత్రి చలించిపోయారు. సన్నాలకు బోనస్ అంటే ఆశపడి మోసపోయిన రైతాంగం పూర్తిగా నష్టపోయారని ఆవేదన చెందారు. వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దమందడి, ఘనపూర్ మండలాల్లో పలు గ్రామాలలో ఐకెపి సెంటర్స్, సింగిల్ విండో సెంటర్స్, మిగతా కొనుగోలు కేంద్రాలలో వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తూ మిగతా 2లో..

# రైతుల అరిగోస చలించిన సింగిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని చూసి రైతులు పడుతున్న అరిగోస చూసి చలించిపోయిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రైతులను ఓదార్చి ధైర్యం చెప్పారు. రాష్ట్రములో 5లక్షల 42వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని ప్రభుత్వం 90లక్షల ధాన్యం సేకరణ చేస్తున్నామని చెప్పి అందులో కూడా 40శాతం కొనుగోలు చేయలేదని విమర్శించారు. ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీల నిర్లక్ష్యం వైఫల్యం వల్ల రైతులు ధాన్యాన్ని అమ్మడానికి నెలలు నెలలుగా పడిగాపులు పడుతున్నారని రైతుల దీనస్థితి చూస్తే కడుపు తరుక్కు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

### కలెక్టర్‌కు ఫోన్‌లో పలు సూచనలు

కొనుగోలు కేంద్రాలలో విస్తృతంగా పర్యటించి రైతుల సాధక బాధకలను తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కలెక్టర్‌కి ఫోన్‌లో మాట్లాడుతూ రైతుల అగచాట్లు హరిగోస వర్ణనాతీతం అని వెంటనే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వేదికలను ఉపయోగించుకొని అందులో ధాన్యాన్ని నిలువచేసే అవకాశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. లారీలు, ట్రక్కులు లేని వారికి ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు ఇచ్చారు అని విచారణ చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు రాళ్ల.కృష్ణయ్య, మన్నే గౌడ్, పులిందర్, పీన్య నాయక్, ప్రతాప్, శివ, లక్ష్మణ్ , మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ప్రతి గింజను కొనాలి

(మొదటి పేజీ తరువాయి)

పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వడ్లు, మక్కలు, సన్‌ఫ్లవర్, శనగలు, జొన్నల కొనుగోళ్ల విషయంలో రెండు ప్రభుత్వాలు ఒకరిపై



ఒకరు నెపం వేసుకుంటూ రైతులను మోసం చేస్తున్నాయని విమర్శించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎరువులు, వడ్ల కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు రాలేదని పేర్కొన్న ఆయన.. ప్రస్తుతం ఆన్‌లైన్ ట్యాగింగ్, కొత్త నిబంధనల పేరుతో కొనుగోళ్ల ఆలస్యం కావడం వల్లే ధాన్యం వర్షాలకు తడిసిపోయిందన్నారు. సీఎం చెప్పినట్లు 80 శాతం కొనుగోళ్లు పూర్తికాలేదని, ఇంకా అనేక మార్కెట్లలో ధాన్యం కల్లాల్లోనే ఉందని చెప్పారు. తడిసిన వడ్లను వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లు క్వింటాల్‌కు 3 నుంచి 5 కిలోల తరుగు తీస్తూ, ఏ-గ్రేడ్ ధాన్యాన్ని బీ-గ్రేడ్‌గా నమోదు చేసి రైతులను వేల రూపాయలు నష్టపరుస్తున్నారని ఆరోపించారు. రవాణా, హమాలీ, వెయిటింగ్ ఛార్జీలు భారం కూడా రైతులపైనే మోపుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కోటి 40 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుండగా, కేంద్రం కేవలం 51 లక్షల టన్నుల కోటానే ఇచ్చిందని హరీశ్ రావు అన్నారు. బీజేపీ నాయకులు ఇక్కడ ధర్నాలు చేయడం కంటే ఢిల్లీలో కోటా పెంపు



కోసం పోరాడాలని సూచించారు. గతంలో కేంద్రం కోటా ఇవ్వనప్పుడు కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి ధర్నా చేశారని గుర్తుచేశారు. బక్రీద్ పండుగ సమీపిస్తున్నందున లారీ డ్రైవర్ల కొరత ఏర్పడే అవకాశం ఉందని, వారం రోజుల పాటు ఇసుక తవ్వకాలు, రవాణాను నిలిపివేసి ఆ లారీలను ధాన్యం రవాణాకు వినియోగించాలని ప్రభుత్వానికి సూచించారు.

రైతుల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ ప్రాధాన్యత కావాలని హరీశ్ రావు పేర్కొన్నారు.

# సంస్కృతి ప్రతిబింబించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంచే విధంగా ప్రత్యేక ప్రదర్శనలు, సమాచార కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఫైర్ శాఖ, సఖీ, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, మెప్మా, వ్యవసాయ శాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, విద్యుత్ శాఖ తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక థీమ్ ఆధారిత స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామ స్థాయిలో కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను ఆవిర్భావ వేడుకల్లో ప్రదర్శించాలని, ఆస్తులు, రుణాల పంపిణీ సర్టిఫికెట్లు, స్వశక్తి మహిళలకు బ్యాంకు లింకేజీల పంపిణీ వంటి కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆహ్వానితులందరికీ ఆహ్వానాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ మహేశ్వర్, డిసిపి వెంకటరమణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, డిపిఓ జగదీశ్వర్, మెప్మా పీడీ స్వరూప రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి, డి.ఆర్.డి.ఓ గీత, వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, బీసీడీవో అనిల్ ప్రకాష్, పలువురు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారం

(మొదటి పేజీ తరువాయి)

నిరుపేదల కల సాకారమవుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ




నమూనా గృహాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా నిర్మాణం పూర్తయిన 2700 ఇందిరమ్మ ఇండ్లను వచ్చే నెల 1 వ తేదీన గృహ ప్రవేశాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, సర్పంచ్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు తలెత్తొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ధాన్యం తడిసినట్లు సమాచారం అందడంతో జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ, పౌర సరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

### ధాన్యం తరలింపుపై ప్రత్యేక చర్యలు

తడిసిన ధాన్యం రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు లారీలు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి అత్యవసరంగా మిల్లులకు తరలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు సుమారు 556 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సమీపంలోని పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు విజయవంతంగా తరలించారు. మిగిలిన 8 మెట్రిక్ టన్నుల ధాన్యం వద్ద భారీగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో వెంటనే తరలించడం సాధ్యంకాలేదని, నీటిని తొలగించిన అనంతరం ధాన్యాన్ని సంచుల్లో నింపి మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

### భూత్పూర్ మండలంలో ప్రత్యేక పర్యవేక్షణ

భూత్పూర్ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన రైతు కె. శ్రీనివాసులు నిల్వ చేసిన వరి వర్షాల



కారణంగా పూర్తిగా తడిసిపోవడంతో అధికారులు వెంటనే స్పందించి పరిశీలనలు చేపట్టారు. హస్నాపూర్ పీపీసీని పరిశీలించిన జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, రైతు వరిని పీపీసీ వద్ద కాకుండా సమీపంలోని లోతట్టు ప్రాంతంలో ఆరబెట్టినట్లు గుర్తించారు. భారీ వర్షాలతో అక్కడ సుమారు 150-200 వరి సంచులు నీటిలో తడిసిపోయినట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో తాటికొండలోని నరహరి పారా బాయిల్డ్ రైస్ మిల్ యాజమాన్యంతో అధికారులు చర్చించి, ముందుగా వరిని అక్కడి నుంచి తరలించి, సక్రమంగా సంచుల్లో నింపి మిల్లుకు తీసుకురావాలని నిర్ణయించారు.

రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ధాన్యాన్ని సురక్షితంగా తరలించి ఎంఎస్పీ చెల్లింపులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

### జిల్లాలో ధాన్యం కొనుగోలు చెల్లింపులు



జిల్లాలో ఇప్పటివరకు 15,046 మంది రైతుల నుంచి 83,591 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, అందులో 81,681 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే వివిధ రైస్ మిల్లులకు తరలించినట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే 11,267 మంది రైతులకు కనీస మద్దతు ధర కింద సుమారు రూ.145 కోట్ల చెల్లిం పులు విడుదల చేసినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లులకు తరలింపు మరియు ఎంఎస్పీ చెల్లింపుల ప్రక్రియలను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతంగా అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు.



# పీపీసీ సెంటర్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:** బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నర్సంపేట మండలంలోని మక్దుంపురం, పాత మక్దుంపురం, జోజిపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన పీపీసీ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, తూకం, రవాణా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తరలింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని సూచించారు. ఈ సందర్శనలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి,డీసీఓ నీరజ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సవాయిగూడెంలో రూ.4 కోట్లతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు

**పనులను పరిశీలించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన మహిళా వారోత్సవాల సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలో రూ. 4 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్ పనులను



బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.

వనపర్తి జిల్లాలో మొదటగా వనపర్తి మండలంలోని సవాయిగూడెం, ఆత్మకూరు మండలాలకు ఈ సోలార్ ప్లాంట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని వడ్డీ లేని రుణాలను, ఆర్టీసీ బస్సులకు ఓనర్లను, అమ్మ ఆదర్శ పాఠశాలకు చైర్మన్గా, డీజిల్ బంకులకు ఓనర్లుగా, పాఠశాల విద్యార్థులకు బట్టలు కుట్టి వారిగా, పాఠశాలలో వంటలు చేసేవారిగా, క్యాంటీన్ నడిపేవారీగా, మహిళల పేరుపై రైసుమిల్ల ఏర్పాటు, గోదాంల నిర్మాణం, ఇలాంటి అనేక కార్యక్రమాలను చేపట్టి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

రెండేళ్ల కాలంలో ఇచ్చిన హామీలే కాకుండా కొత్త హామీలను కూడా అమలు చేశామని మిగతా హామీలు కూడా వెంటనే నెరవేరుస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ సొంత బిడ్డను ఇంటిలో నుంచి తరిమేసే పరిస్థితి ఉందని అలాంటివారు రాష్ట్ర లోని మహిళలు అభివృద్ధిని ఎందుకు కోరుకుంటారు అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఎన్నో చేస్తుందని రానున్న కాలంలోనూ కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యమవు తుందని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ దీవించాలని కోరారు.

కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్, డిఆర్డిఓ ఉమాదేవి, మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, గ్రామాల సర్పంచులు మహిళా సంఘం సభ్యురాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మోడీ కాళ్లు పడతరో మెడలు వంచుతరో రైతులను ఆదుకోండి

**సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి.**

**పెట్రోలో డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో తాళ్లతో ట్రాక్టర్ లాగి నిరసన**

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:**
మోడీ కాళ్లు పడుతరో,మెడలు వంచుతరో రైతులను ఆదుకోండి అని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు.8మంది బీజేపీ ఎంపీలు రైతుల పక్షాన మోడీని కలవాలని దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేసే కుట్రకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం అంటూ మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచడం పై కేకే మహేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోనీ) ఆధ్వర్యం లో పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ ట్రాక్టర్ ను తాళ్ళతో లాగి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సామాన్య ప్రజల బ్రతుకులని మరింత కష్టతరం చేసే కుట్రకు బీజేపీ ప్రభుత్వం తెర లేపింది అని అన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగాయంటే రానున్న రోజుల్లో నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం ఖాయమన్నారు.

రైతులను నట్టేట ముంచుతూ రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమాన్ని రాష్ట్ర బీజేపీ పార్టీ నిర్వహించడం సిగ్గుచేటు అని అన్నారు.బీజేపీ బీఆర్ఎస్ దగ్గర పాఠాలు నేర్చుకొనే కర్మ మాకు పట్టలేదు అని రైతులకు ఉచిత విద్యుత్ అందించింది అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి అని రైతు రుణమాపికి శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ కూడా రైతులకు రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను మహిళల సంఘాలకు కేటాయించి కొనుగోళు సజావుగా సాగేలా చూస్తున్నాం అని అన్నారు.

బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటే రైతుల పట్ల మోసాలు కన్నీళ్లు అని రైతుల బాగు కోరితే మీ 8 మంది ఎంపీ లు పోయి మోడీ కాళ్లు పడుతరో, మెడలు వంచూతారో రైతులను ఆదుకోండి అని రాష్ట్రంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే కేంద్రం కొనేది 40 లక్షల మెట్రిక్ టన్నులే అని అన్నారు.

ఉత్తర భారత దేశంలో పండించే గోధుమలు ఎందుకు కొంటున్నారో చెప్పాలి అని మీరు మొక్క జొన్నలు కొంటలేరు మేం కొంటున్నాం అని ఈ వివక్ష ఎందుకో..? మీ మోడీని అడిగి ఇక్కడికి రండి అని అన్నారు.రైతులు మీకు అండగా లేరు మీ ఉనికి కోసమే మీరు ధర్నాలు చేస్తున్నారని

వారి ఉచ్చులో రైతులు పడకండి అని కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని రైతుల గురించి మాట్లాడే హక్కు బీజేపీ, బీఆర్ఎస్ లకు లేదు అని అన్నారు.ప్రతి గింజను కొంటాం రైతు లెవరు అధైర్య పడొద్దు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, మండల సర్పంచ్ లు, మార్కెట్ కమిటీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మాతా రమాబాయి అంబేద్కర్ వర్ధంతి - ఆసిఫాబాద్‌లో ఘన నివాళి

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి , మే 27:** భారత రాజ్యాంగ నిర్మాత, బోధిసత్వ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ధర్మపత్ని, త్యాగమూర్తి మాతా రమాబాయి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమి వద్ద ఘనంగా నివాళి అర్పించారు.

సెంటర్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రశాంత్ మాట్లాడుతూ – “బాబాసాహెబ్ అంబేద్కర్ ఉన్నత ఆశయాల సాధనలో మాతా రమాబాయి చేసిన త్యాగం, చూపిన ఓర్పు ఎనలేనివి” అని పేర్కొన్నారు. అలాగే సెంటర్ కమిటీ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాలలో మహానుభావుల జయంతులు, వర్ధంతులు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో లుంబిని దీక్ష భూమి అధ్యక్షులు తుకారాం, సెంటర్ కమిటీ ఉపాధ్యక్షులు చంద్రీ చంద్రయ్య, కోశాధికారి దుర్గం అనిల్, కార్యదర్శులు జాడి సంతోష్, తక్సండే శంకర్, ప్రచార కార్యదర్శి



వైరగడే లోహాజి, మాజీ అధ్యక్షులు జాడి బాపు, సుధాకర్, స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు దుర్గం యశ్వంత్ రావు, దుర్గం తిరుపతి, అలాగే కార్యవర్గ సభ్యులు దుర్గం పురుషోత్తం, కట్కర్ అజిత్, బౌద్ధ ఉపాసకులు కొండయ్య, దుర్గం మారుతి, జాడి అశోక్, కట్కర్ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**
షాద్నగర్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న తెలుగుదేశం మహానాడు కార్యక్రమానికి కొత్తకోట నుండి తెలుగుదేశం కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కొత్తకోట టీడీపీ మండల అధ్యక్షులు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో తెలుగుదేశం తమ్ముళ్లు మహానాడు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా షాద్నగర్ లో మహానాడు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని నెల్లూరు ప్రాంతంలో భారీ ఎత్తున 27 నుండి 29 వరకు మహానాడు జరుగు తుందని తెలిపారు. అందులో భాగంగా ఇక్కడ హై కామండ్ ఆదేశాల మేరకు షాద్నగర్లో మహానాడు నిర్వహిస్తూ



తెలుగుదేశం పార్టీ విస్తరణ, సంక్షేమ అభి వృద్ధి, పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యా చరణ తదితర అంశాలపై మహానాడులో చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ మదర్ మేరీ స్కూల్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతం...?**

**ఫ్లడ్ జోన్‌లో ఉన్నప్పటికీ బిల్డింగ్ నిర్మాణానికి అనుమతులు ఎట్లా వచ్చాయి..?**

**ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఐసా జిల్లా కార్యదర్శి బి సుజాత**




**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని మెట్పల్లి గ్రామ పరిధిలో ఉన్న సెయింట్ మదర్ మేరీ స్కూల్ పూర్తిస్థాయి నిబంధనలకు విరుద్ధంగా ఉందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఐసా జిల్లా కార్యదర్శి బి.సుజాత ఆరోపించారు..

ఆ స్కూల్లో దాదాపు 200 మంది విద్యార్థులు చదువుతున్నారని గ్రామ అధికారుల నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు ఇప్పటివరకు ఆ స్కూల్ పై చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతం అని వారు సందేహం వ్యక్తం చేశారు.

ఆ పాఠశాల పూర్తిస్థాయి ఫ్లడ్ జోన్‌లో ఉన్నప్పటికీ గ్రామస్థాయి నుంచి బిల్డింగ్ అనుమతులు ఎట్లా ఇచ్చారని ప్రశ్నించారు.. అధికారులు, యాజమాన్యం కుమ్మక్కై వారి సొంత లాభాల కోసమే విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెడుతున్నారన్నారు.. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పుడు అధికారులు బిల్డింగ్ నిర్మాణానికి విషయం ఎలా ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. అధికారులు ఇప్పటికైనా ఆ స్కూల్ పైన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున స్కూల్ ముందు బైఠాయించి ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు..జూన్ ఒకటో తారీకు లోపు ఆ స్కూల్ కి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని, అది వరద ప్రాంతంలో ఉంది అని తెలిసిన అనుమతులు ఇచ్చి సహకరించి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిన గ్రామస్థాయి అధికారుల నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు అందరిపైనా చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు బుర్ర స్వాతి, అనూష, పల్లవి అంజి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధే గ్రామాల అభివృద్ధి

**- గంగుల సంతోష్ కుమార్ ఎంపీడీవో**

**భీంగల్,అక్షిత న్యూస్:** భీంగల్ మండలం దేవన్ పల్లి, కారేపల్లి తాండ, రహత్ నగర్, కొత్త తాండ మరియు తాళ్ల పల్లి తాండ గ్రామలలో గ్రామ ఐక్య మహిళా సంఘాల భవనాలకు భూమి పూజ నిర్వహించడం జరిగింది. ప్రతి గ్రామంలో మహిళల కోసం ప్రత్యేక భవనం ఉండాలని ప్రభుత్వ ఉద్దేశం అనుసరించి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి పది లక్షల రూపాయల నిధులతో పైన తెలిపిన గ్రామాలలో భవనాలకు భూమి పూజ నిర్వహించడం జరిగింది .

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్, మండల అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు ఏపిఎం ప్రమీల సీసీలు శ్రీనివాస్, నరేష్,రఘు, విక్రమ్ రాజ్ ఏఈ ,వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



# మురికి కాలువలు తీసిన కౌన్సిలర్



**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ 15వ వార్డులో తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి మురికి కాలువలు నీరు నిండి హోటల్ ఖాజా ఇంట్లోకి మురికి కాలువ నీరు వెళ్లగా..విషయం తెలుసుకొన్న ఆ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నారామన్ అయ్యన్న తానే రంగంలోకి దిగి మురికి కాలువను తీసి కాలనీవాసుల మన్ననలు పొందారు. అదేవిధంగా పెద్దల పండుగ బక్రీద్ కావడంతో త్రాగునీటి సమస్యను తీర్చాలని ఈ రెండు రోజులు రెగ్యులర్ గా త్రాగునీరు వదలాలని కమీషనర్ సైదయ్యకు కోరారు.

గత వారం రోజుల నుండి త్రాగునీరు రావడం లేదని 15వ వార్డు కౌన్సిలర్ అయ్యన్న ముందు వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. హోటల్ ఖాజా ఇంటి ముందు బోరు చెడిపోయిందని మున్సిపాలిటీకి తెలిపిన పట్టించుకోకపోవడం బాధాకర మని ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

## ఆసిఫాబాద్ పట్టణ మున్నూరు కాపు సంఘం - నూతన కార్యవర్గం ఎన్నికలు

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్ లో మున్నూరు కాపు సంగం పట్టణ ఆత్మీయ చైతన్య సదస్సు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ అధ్యక్షుడు గాజుల జక్కయ్య, ప్రధాన కార్యదర్శి మిట్ట దేవేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభ్యులు ఏకగ్రీవంగా పట్టణ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

**నూతన కార్యవర్గం**

- పట్టణ అధ్యక్షుడు – దేగల సత్యనారాయణ
- ప్రధాన కార్యదర్శి – బొరగంటి సంతోష్ కుమార్
- వర్కింగ్ ప్రెసిడెంట్ – పుట్ట వెంకటేష్
- ఉపాధ్యక్షులు – తుపాకుల సాయి
- కోశాధికారులు – గోనె వినేష్, కవల మహేందర్
- ముఖ్య సలహాదారు – అనిశెట్టి సదాశివ్
- కార్యదర్శులు – గాడి నరేందర్, నరాల శ్రీనివాస్

**గౌరవ అధ్యక్షులు:** బండారి విశ్వనాథం, గద్దల వెంకటేశం
- సైదం రవీందర్



**సలహాదారులు:** తాటిపెల్లి సుభాష్, జాపతి రమేష్, బోరిగాం సీతారాం, రేగుల బాలేష్

**గౌరవ మహిళా అధ్యక్షులు:** గుర్రాల హరిప్రియ, కొండు భారతి

నూతనంగా ఎన్నికైన నాయకులు సమాజ ఐక్యత, యువత అభివృద్ధి, మరియు మున్నూరు కాపు సంఘ బలోపేతం కోసం కలిసి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువ నాయకులు, మహిళలు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘానికి మద్దతు తెలిపారు.

## బక్రీద్ పండుగ త్యాగం

# సేవా భావానికి ప్రతీక

**-మాజీ ఎంపీ నామ**

**-బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ**

**-ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి బీఆర్ఎస్ కృషి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో:** త్యాగం సేవా భావానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ పవిత్ర పండుగ సమాజంలో సోదరభావం ప్రేమ శాంతి సామరస్యాలను మరింత పెంపొందించాలని తెలిపారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన తెలిపారు. పేద ముస్లిం యువతుల వివాహాలకు షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించిందన్నారు. విదేశీ విద్య పథకం ద్వారా ఉన్నత చదువులకు అవకాశాలు కల్పించడంతో పాటు మసీదులు ఖబర్‌స్థాన్‌ల అభివృద్ధికి నిధులు కేటాయించిందని పేర్కొన్నారు.తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో జీవించేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందని నామ తెలిపారు. మత సామరస్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

## మహిళా సంఘాల భవన నిర్మాణానికి భూమి పూజ

**గ్రామ సర్పంచ్ యండి పర్వీన్ సలీం**

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:**

పెద్ద కొత్తపల్లి మండల కేంద్రంలో చిన్నకర్వముల గ్రామాలలో మహిళా సంఘాల భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ యండి పర్వీన్ సలీం భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యండి పర్వీన్ సలీం మాట్లాడుతూ మన ప్రియతమ మంత్రి, నిరంతరం ప్రజల కోసం శ్రమించే జూపల్లి కృష్ణ రావు ఆదేశాల మేరకు, వారి దిశా నిర్దేశంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. అలాగే,మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాలతో దూసుకుపోతుందన్నారు.

మహిళా సంఘాల మీటింగులు పెట్టుకోవడానికి, వారి కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి ఇబ్బంది లేకుండా, చిన్నకర్వముల లో ప్రత్యేక కార్యాలయ భవనానికి భూమి పూజ చేసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ మహిళా పక్షపాత వైఖరికి నిదర్శనం.



మహిళా సంఘాల అక్కాచెల్లెమ్మలందరికీ ఈ భవనం ఎంతో ఉపయోగపడాలని ఆశిస్తూ సర్పంచ్ యండి పర్వీన్ సలీంమాట్లాడరు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ,ఏఈ, గ్రామ పంచాయతీ నెంబర్లు మైసమ్మ కమిటీ నెంబర్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ నెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, స్థానిక నాయకులు ఉప సర్పంచ్ మాసయ్య, వార్డు మెంబర్లు, గ్రామపంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

## వివోఏల నిరవధిక సమ్మెకు తెలంగాణ రక్షణ సేన పార్టీ సంఘీభావం

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మండల వివిఎలు తమ సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తుండగా తెలంగాణ రక్షణ సేన పార్టీ బుధవారం సంఘీభావం తెలిపి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి వివో ఏలు గ్రామాలలో చాలీచా



లని జీతాలతో పని చేస్తున్నారని వీరి సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరైనది కాదన్నారు. పని భారం కూడా అధికంగా ఉందని పని భారాన్ని తగ్గించాలన్నారు. ప్రభుత్వం కనీస వేతనం కింద 20 వేల రూపాయలు ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ వర్తింపచేయాలని, అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతి కల్పించాలని, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, ట్యాబ్ నెట్వర్క్ సౌకర్యం కల్పించాలని, 58 జీవోను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు టిఆర్ఎస్ నాయకులు తెలిపారు. వివో ఎలా న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారం అయ్యేవరకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వివోఏలకు టిఆర్ఎస్ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మజీద్, వరద సతీష్, భాస్కర్ గౌడ్, సయ్యద్ జావిద్, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, ఉమేష్, రఫీక్, సిద్ధూ, సయ్యద్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో కాలిపోయిన మొక్కజొన్న పంటలకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలి

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:**

నాగర్‌కర్నూల్ జిల్లా, పెద్దకొత్తపల్లి మండలం, చంద్రకల్ గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న పంటలు పూర్తిగా దగ్ధమై రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు అప్పులు చేసి, అధిక పెట్టుబడులతో విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు పెట్టి ఎంతో కష్టపడి సాగు చేసిన పంట కళ్లముందే అగ్నికి ఆహుతి కావడంతో రైతు కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయి.

ఈ అగ్ని ప్రమాదంలో పెరమలి బాలయ్య, పెరమలి మంగమ్మ,



పెరమలి నరసింహ, పెరమలి స్వామి, గడ్డం బాలయ్య, గడ్డం వీరయ్య, ఆవుల వెంకటయ్య, ఆవుల నిరంజన్, నరసింహ రైతుల మొక్కజొన్న పంటలు పూర్తిగా కాలిపోయాయి. అనేక ఎకరాల్లో సాగు చేసిన పంట అగ్నికి ఆహుతి కావడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల పాలయ్యారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బిజ్జ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సూర్యశంకర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మాట్లాడుతూ, వెంటనే జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి పూర్తి స్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు. ప్రతి ఎకరాకు సరైన పరిహారం ప్రకటించి రైతు కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు పూర్తి నష్టపరిహారం అందే వరకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు, నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు.

## శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుకలు నిర్వహించుకోవాలి

**సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేసే పవిత్ర పర్వదినం బక్రీద్**

**ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ ప్రత్యేక ఏర్పాట్లు**

**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** త్యాగం, సహనం, సోదరభావానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి వనపర్తి జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం, ప్రేమ, దయ, సోదరభావం వంటి గొప్ప మానవీయ విలువలను చాటిచెప్పే పవిత్రమైన పర్వదినమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సుఖసంతోషాలతో, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

జిల్లాలో బక్రీద్ వేడుకలు శాంతియుత వాతావరణంలో, పరస్పర గౌరవభావంతో నిర్వహించుకోవాలని సూచించారు. సామాజిక ఐక్యతను కాపాడుతూ, పరస్పర సహకారంతో పండుగను విజయవంతంగా జరుపుకోవాలని కోరారు.

పండుగ సందర్భంగా ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఎటువంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీసు అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.

## ప్రమాదంలో మరణించిన తోటి ఫోటోగ్రాఫర్ కుటుంబానికి చేయూత

**కోదాడ, అక్షిత ప్రతినిధి:**

కోదాడలో ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తూ, ఇటీవల సీతారాంపురం స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఫోటోగ్రాఫర్ ఇమ్రాన్ కుటుంబాన్ని కోదాడ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు మానవత్వంతో ఆదుకున్నారు.



ఇమ్రాన్ మృతితో బాధలో ఉన్న ఆయన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే సంకల్పంతో యూనియన్ సభ్యులు విరాళాలు సేకరించారు.

సభ్యులందరూ కలిసి ఎవరికి తోచిన విధంగా వారు ఆర్థిక సహాయం అందించగా మొత్తం రూ.60,500 నగదును బుధవారం యూనియన్ ప్రతినిధులు కోదాడలోని ఇమ్రాన్ నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు. తోటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచేందుకు విరాళాలు అందించిన ప్రతి ఒక్క ఫోటో, వీడియోగ్రాఫర్‌కు అసోసియేషన్ ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వనపర్తి వర్మ, మరికంటి లక్ష్మణ్, పిల్లుట్ల వెంకట్, శ్రీరామ్ కలర్ ల్యాబ్ వాసు,స్వామి, శ్యామల సైదులు, ప్రభాకర్, అల్లా బక్షు,శంకర్, నరేష్,అహమ్మద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గన్నీ సంచులు సిద్ధంగా ఉంచాలి

**రైతుల సమస్యలు విన్న కలెక్టర్**

**కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి**

**కొండనాగుల వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలో బుధవారం ఉదయం రైతు వేదిక వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన వరి ధాన్యం తడవడంతో రైతులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ నేరుగా కొనుగోలు కేంద్రానికి చేరుకుని పరిస్థితులను పరిశీలించి రైతులతో మాట్లాడారు.

వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన కలెక్టర్ రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం



రైతుల పక్షాన నిలబడి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ ఉంచుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ధాన్యం తూకం, నిల్వ, తరలింపు ప్రక్రియలపై అధికారులను అడిగి తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు.

రైతులు ధాన్యం విక్రయంలో ఇబ్బందులు పడకుండా గన్నీ సంచులు, టార్పాలిన్లు, రవాణా వాహనాలు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ట్యాబ్ ఎంట్రీలను త్వరితగతిన పూర్తి చేసి బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి తాహసిల్దార్ శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



# భూపాలపల్లిలో రైతు గోస - బీజేపీ భరోసా యాత్ర

**రైతుల సమస్యలు తెలుసుకున్న భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు**

**రైతన్నల సమస్యలపై బీజేపీ ఆరా.**

**రైతాంగానికి అండగా ఉంటామని భరోసా..**

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా వ్యవహరించడం వల్ల తెలంగాణ వ్యాప్తంగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు తీవ్ర గందరగోళానికి గురయ్యాయని భాజపా రాష్ట్ర నాయకులు మండిపడ్డారు..తెలంగాణ రైతాంగానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని వారు స్పష్టం చేశారు..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం చెల్పూర్ లో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిషిధర్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతు గోస – బీజేపీ భరోసా"

యాత్ర నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ,ఎంపీలు ఈటల రాజేందర్,రఘునందన్‌రావు, ఎమ్మెల్యేలు కాటిపెల్లి వెంకట రమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి , రామారావు పటేల్ , ఎమ్మెల్సీ అంజి రెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవపురం లక్ష్మి నర్సయ్య, ఉపాధ్యక్షులు రాగిడి తిరుపతి రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి బద్దం మైపాల్ రెడ్డి హాజరయ్యారు..ఈ సందర్భంగా చెల్పూర్ లోని ఐకెపి సెంటర్ లో రైతులతో వారు మాట్లాడారు..అన్నదాతలు పడుతున్న సమస్యలను తెలుసుకొని వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు..ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుండటం,సరైన మౌలిక సదుపాయాలు లేక పోవడం, వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోవడం, సకాలంలో చెల్లింపులు జరగక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

### కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేవు

రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా వ్యవహరించడం వల్ల తెలంగాణ వ్యాప్తంగా




వరి, మొక్కజొన్న కొనుగోళ్లు తీవ్ర గందరగోళానికి గురయ్యాయని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గోదాములు, తాగునీరు, నీడ, సరైన రవాణా సౌకర్యాలు వంటి కనీస వసతులు కూడా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాలు పడితే ధాన్యం పూర్తిగా తడిసి రైతులు లక్షల్లో నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా సకాలంలో డబ్బులు చెల్లించక రైతాంగాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత పూర్తిగా లోపించిందని, రైతులకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు.

### రైతులకు బిజెపి అండగా ఉంటుంది

తెలంగాణ రైతాంగానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. రైతుల పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు బీజేపీ పోరాటం ఆగదని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తుందని, రైతాంగ హక్కుల కోసం ప్రతి స్థాయిలో పోరాటం కొనసాగిస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...

# ముస్తాబాద్ మండల కేంద్రంలో రైతుల నిరసన

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అకాల వర్షాలు రైతన్నలను తీవ్రంగా నష్టపరిచాయి. అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాలు, యార్డుల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. దీంతో తీవ్ర ఆవేదనకు గురైన రైతులు ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆందోళనకు దిగారు. "అడ్వాంటేజ్ టెక్నాలజీ ఉన్నా ముందస్తు వర్ష సూచనలు ఎందుకు ఇవ్వలేదు..? రైతులకు ముందస్తు జాగ్రత్తలు ఎందుకు చెప్పలేదు..?" అంటూ ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంపై రైతులు మండిపడ్డారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమని ఆరోపించారు.అకాల వర్షాలతో నష్టపోయిన ధాన్యాన్ని బేషరతుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే పరిశీలించి రైతులకు న్యాయం



చేయాలని కోరుతూ రోడ్డుపై ధర్నా నిర్వహించారు.



# జిల్లాలో అకాల వర్షం

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం వల్ల ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల లోని పలు గ్రామాల్లో అకాల వర్షం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోగా ఈదురు గాలులకు టార్పాలిన్ కవర్లు ఎగిరి



పోయాయి. ధాన్యపు రాశులపై నిలిచిన నీరును రైతులు తొలగించారు. అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన వ్యక్తం చేస్తుండగా నెల రోజులుగా కొనుగోలు చేయడం లేదంటూ రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీరలను ఇచ్చేలా చర్యలు చేపట్టాలి

**17వ వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్**

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 17 వ వార్డులో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ పథకం ద్వారా వార్డులో ఉన్న మహిళా సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా చీరలను వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం



చేపట్టిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ పథకంలో భాగంగా వార్డులో ఉన్న మహిళా సంఘాల సభ్యులకు ఒక్కొక్కరికి ఒక చీర చొప్పున పంపిణీ చేపట్టడం జరుగుతుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసిఆర్ తెలంగాణలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడ బిడ్డకు బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలను ఇవ్వడం జరిగిందని, కానీ ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి మహిళకు సంవత్సరానికి 2 చీరల చొప్పున ఇస్తామని చెప్పి, ఇప్పుడు మహిళా సంఘాలలో ఉన్న సభ్యులకు మాత్రమే అది కూడా ఒక్కో చీరను మాత్రమే ఇవ్వడం జరుగుతుందని, అలా కాకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీరలను ఇచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, వార్డు ఆర్పి లు మేఘన, మమతలు వార్డు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## సేవా దృక్పథంతో రాంపూర్ గ్రామ సర్పంచ్

### గ్రామంలో చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం

### గ్రామ సర్పంచ్ అత్తినారపు శివకుమార్

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచి అతినారపు శివకుమార్ ఇటీవల గత ఐదు నెలల క్రితం సర్పంచి ఎన్నికలు గ్రామ ప్రతిమ పౌరునిగా గెలుపొందారు. ఆనాటి నుండి నేటి వరకు కూడా గ్రామంలో పేదలు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబాలకు దాన సంస్కారాల నిమిత్తం తన వంతు సాయంగా ఇస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. యువ సర్పంచ్ గ్రామానికి ఎన్నిక కావడం చాలా గర్వకరం. వారి సేవలు మరింత ముందుకు వెళ్లాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇటీవల గ్రామానికి చెందిన లచ్చమ్మ మరణించడంతో వారి కుటుంబానికి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుద్దటి కృష్ణయ్య ,యువ నాయకులు అతినారపు శ్రీను. వార్డు సభ్యులు సుధీర్ గౌడ్. బాలేశ్వరమ్మ. మణెమ్మ. బాలస్వామి. గ్రామస్తులు రాముడు, లింగ స్వామి,శీను. తదితరులున్నారు.

## సామాజిక పెన్షన్ మంజూరు విధానంలో సాంకేతిక సమస్యలను సవరించండి

### రాష్ట్ర ప్రభుత్వానికి బీజేపీ నాయకుని విన్నపం

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకంలో వృద్ధ దంపతుల్లో ఒకరు మరణించిన సందర్భంలో తక్షణ సహాయం అందించే విధానంలో సాంకేతిక మార్పులు చేయవలసిందిగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి రాష్ట్ర ప్రభుత్వానికి బుధవారం లెటర్ ద్వారా విన్నవించారు.



రాష్ట్రం లో అమలు చేస్తున్న వివిధ రకాలైన సామాజిక పెన్షన్ లకు సంబంధించి, వృద్ధులు, విధవులు, వికలాంగులు మరియు ఇతరులకు అందిస్తున్న పెన్షన్లలో జరుగుతున్న సాంకేతిక పొరపాటును ప్రభుత్వం దృష్టిలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టవలసిందిగా లెటర్ ద్వారా కోరుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా సహకార సంఘాలకు సంబంధించిన లబ్ధిదారులు ప్రతి నెలా తమ పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు.

ప్రధాన అంశం ఏమిటంటే, వృద్ధ దంపతుల్లో ఒకరు మరణించినప్పుడు, ఉదాహరణకు భర్త మరణించిన సందర్భంలో, భార్య అర్హత మేరకు తక్షణమే పెన్షన్ పొందే హక్కు కలిగి ఉంటుంది. ప్రస్తుతం భర్త ఓఏపీ వృద్ధాప్య పెన్షన్ పొందుతున్నట్లయితే, ఎంపిడివో లాగిన్ ద్వారా "ట్రాన్సఫర్ ఆఫ్ పెన్షన్" ద్వారా విడో పెన్షన్ భార్యకు మంజూరు చేయబడుతోంది.

అయితే వికలాంగుల పెన్షన్, టాడి టాపర్ పెన్షన్ మరియు ఇతర రకాల పెన్షన్లు పురుషులు పొందుతున్న ఇతర పెన్షన్లు ఎంపీడీఓ లాగిన్ ద్వారా బదిలీ కావడం లేదు. దీనివల్ల పెన్షన్ పొందే భర్త మరణించిన మహిళలకు ఏళ్ళు సంవత్సరాలు గడుస్తున్నా కూడా పెన్షన్ మంజూరు కావడం లేదు. కొత్త పెన్షన్లు మంజూరు అయ్యే వరకు, పాత పెన్షన్ బదిలీ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని అలాగే ప్రస్తుతం బదిలీ సదుపాయం కేవలం ఓఏపి పెన్షన్లకే పరిమితమై ఉండటంతో, ఇతర రకాల పెన్షన్లకు బదిలీ జరగడం లేదని లెటర్ లో పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు పలుమార్లు తెలియజేయబడింది.

కాబట్టి భర్త చనిపోయిన మహిళలకు మంజూరు చేయబడే అన్ని రకాల పెన్షన్ల బదిలీ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించి,అర్హులైన లబ్ధిదారులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నట్లు లెటర్ లో పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై కలెక్టర్ ఆరా..

### వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించం

### పీహెచ్‌సీల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని బల్మూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ బుధవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఎన్‌ఎం కిట్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. కిట్‌లో ఉన్న వైద్య పరికరాలు, మందులు, అత్యవసర సేవలకు ఉపయోగించే సామగ్రి గురించి సంబంధిత వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఏఎన్‌ఎం కిట్టులో పాము కాటు, కుక్క వ్యాక్సిన్ లు, పిల్లలకు అందించే వ్యాక్సిన్లు ఉన్నాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని పరికరాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.

అనంతరం ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయానికి అందుబాటులో ఉంటున్నారా, మందులు సరిపడా ఉన్నాయా, రోగులకు ఎలాంటి



ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై ఆరా తీశారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని వైద్య అధికారులను హెచ్చరించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు.


గర్భిణీలు, చిన్నారులకు అందించే వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు సకాలంలో అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ తనిఖీ సందర్భంగా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో యాదగిరి, తహసీల్దార్ శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

### -ఎంపిజె జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం నగరంలోని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపిజె) కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసిమ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఖుర్బానీ అంటే కేవలం జంతుబలి కాదని మానవుడు దైవ మార్గంలో తన సర్వస్వాన్ని త్యజించేందుకు చేసే ప్రకటన అని తెలిపారు.



దైవాన్ని విశ్వసించడం మానవులంతా ఒకటేననే భావన కలిగి ఉండడం తల్లిదండ్రులు-బిడ్డల బాధ్యతలు నిర్వర్తించడం పొరుగువారి హక్కులను గౌరవించడం పేదల పట్ల కరుణ చూపడం వంటి విలువలను ఖుర్బానీ సందేశం ద్వారా సమాజానికి తెలియజేస్తుందని అన్నారు. చెడును నిరోధించి మంచిని పెంపొందించడం కష్టకాలాల్లో సహనంతో వ్యవహరించడం త్యాగ నిరతిని అలవరచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ విలువలన్నింటిని దివ్య ఖురాన్ స్పష్టంగా బోధిస్తోందని ఆయన తెలిపారు. దైవంపై విశ్వాసం ఉంచి సమాజానికి మేలు చేసే సేవాభావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలంతా శాంతి సహనం సౌభ్రాతృత్వంతో కలిసి మెలసి బక్రీద్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలందరికీ షేక్ ఖాసిమ్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిజె జిల్లానాయకులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచడంపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

### - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎప్పుడూ లేనివిధంగా పెట్రోలు డీజీలు గ్యాస్ తదితర చార్జీలను భారీగా పెంచి ప్రజల మీద భారాలు వేయడం దుర్మార్గమైనదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గో కినేపల్లి వెంకటేశ్వరరావు విమర్శించారు. బుధవారం సత్తుపల్లిలో పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,పెట్రోలియం శాఖ మంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ వారి ప్రయోజనాల కోసం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచి సామాన్య, మధ్యతరగతి,పేద ప్రజల మీద భారాలను మోపుతుందని ఘాటుగా విమర్శించారు. అధికారంలోకి రాకటానికే ఎన్నికల సమయంలో ప్రజల మీద ఎలాంటి భారాలు మోపబోమని వారి యొక్క సంక్షేమం గురించి ఆలోచిస్తామని ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిన తర్వాత ధరల భారాలతోటి పన్నులతోటి ప్రజల నడ్డి విరుస్తున్నారని పెట్టుబడిదారీ వర్గాలకు మేలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇరాన్ పైన అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న దుర్మార్గమైన యుద్ధం వలన భారతదేశం దానిని సాకుగా చూపెట్టి పెట్రోల్ డీజిల్ చార్జీలు పెంచడం ప్రజా వ్యతిరేకమైన చర్యలలో భాగమేనని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచన చేసి, ప్రజల మీద భారాలు మోపే




ఆలోచనను విరమించుకోవాలని, లేనియెడల ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించి, కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించుతారని ఆయన హితవు పలికారు. ఒకవైపున నిత్యావసర సరుకులు ధరలు పెరిగి సామాన్య మానవులు బ్రతికే పరిస్థితి లేదని మూలిగే నక్క మీద తాటికాయ పట్టచందంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ఇతర ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులు పాలు చేయడం సరైనది కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గోకినేపల్లి లలిత, బీరెల్లి లాజర్ ,గంటా శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు అమర్లపూడి శరత్, రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి, పి వై యల్ జిల్లా నాయకులు అశోక్,పార్టీ మండల కార్యదర్శి తాటి రాజు, మండల నాయకులు ఎస్కే ఆదం, నడికుదురు భాస్కరరావు, సున్నం కృష్ణ, కుంటా కృష్ణ, మారుతి శ్రీనివాసరావు, దుర్గ చెల్లమ్మ రంగమ్మ రమణ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

గురువారం । 28 । మే । 2026

# లైంగిక వేధింపుల నివారణ చట్టం 2013పై అవగాహన

## డిసిపియు యూనిట్ సృజన

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లోని మహిళా వారోత్సవాల్లో భాగంగా డిసిపియు సృజన మాట్లాడుతూ లైంగిక వేధింపుల నివారణ చట్టం 2013 గురించి అచ్చంపేట ప్రాజెక్ట్ లోనే మహిళా ఉద్యోగులకు అంతా పూర్తి అవగాహన కల్పించడం జరిగింది... మహిళలు తమ తమ ఉద్యోగాల్లో ఎలాంటి లైంగిక వేధింపులకు గురైన కచ్చితంగా మనకున్న ఇంటర్నల్ కమిటీస్ కి కచ్చితంగా తెలియజేసి వారి సమస్యలను నివారించుకోవాల్సిందిగా అలాగే మహిళలు అంతా ధైర్యంగా ఈ చట్టాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమానికి అచ్చంపేట సిడిపిఓ, ఎసిడిపిఓ, సూపర్వైజర్స్,



అంగన్వాడీ టీచర్స్ సిహెచ్ఎల్ కోఆర్డినేటర్, ఉమెన్ హబ్ టీం హాజరు కావడం జరిగింది. కోనేరు ప్రతినిధి జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లపై ప్రతిపక్షాల ప్రచారాలు నమ్మొద్దు

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్, అక్షిత ప్రతినిధి:**

ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. కరీంనగర్ నగర పాలక సంస్థ 7వ డివిజన్ పరిధిలోని సదాశివపల్లి గ్రామంలో మహిళ సంఘాల సభ్యులకు



చీరలు, గ్రామానికి చెందిన ఏడుగురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం రైతుల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని ఏ మాత్రం పట్టించు కోలేదని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం,అభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడుతుంటే విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతులు వాస్తవాలను గుర్తించి ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని అన్నారు. రైతుల సంక్షేమమే



ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వారి అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు.రైతు పండించిన ప్రతి గింజ కొంటామని, కొనుగోళ్ల విషయంలో అపోహలు వీడాలని డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ రైతులను కోరారు. రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర లభించేలా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నా మని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. రైతుల శ్రమ వృథా కాకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని చెప్పారు. రైతుల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం కంటే, అభివృద్ధికి సహకరించాలని ప్రతిపక్షాలకు డాక్టర్ కవ్వంపల్లి సూచించారు.

ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఉప కమిషనర్ వేణుమాధవ్, స్థానిక కార్పొరేటర్ ఆకుల నందిని, డివిజన్ అధ్యక్షుడు బండి మల్లేశం, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు ఏనుగు చుక్కారెడ్డి, రామిడి తిరుపతి, సింగిరెడ్డి మల్లారెడ్డిస ఎస్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్ళు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బుధవారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఈ కేంద్రంలో ఎంత ధాన్యం సేకరించారు? ఎంత వరకు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశారు అనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ ఆరా తీయగా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, తూకం వేసిన బస్తాలను మిల్లుకు వాహనాల ద్వారా తరలిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. తూకం వేసిన బస్తాలను జాప్యం చేయకుండా కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని కలెక్టర్ సూచించారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై ఆరా తీశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముందుగానే టార్పాలిన్లు సరిపడా అందుబాటులో పెట్టుకోవడం ద్వారా వర్షాలకు ధాన్యం తడవకుండా ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు తరలించిన అనంతరం



మిల్లులో అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.

సన్న రకాల సాగుపై దృష్టి సారించాలని రైతులను కోరారు. తనిఖీలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, తదితరులు ఉన్నారు.



# చినుకు పడితే... చిత్తడే...


## కాలనీకి సిసి రోడ్డు ఏర్పాటు చేయండి

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని రాంపురం గ్రామంలో చినుకు పడిందంటే చిత్తడిగా మారే ఈ రహదారి. కనుక గ్రామంలో ఇట్టి రహదారికి సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని . అదేవిధంగా తాత్కాలికంగా గుంతలలో మట్టిని కొట్టించాలని కాలనీవాసులు కోరుతున్నారు. గ్రామ సర్పంచి ఈ కాలనీకి వెళ్లే రహదారి వైపు ఒకసారి చూసి రహదారిని బాగు చేయాలని కోరుతున్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఐఎన్టీయూసీ నాయకులు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రజాక్ , క్రాంతి కుమార్

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ సంక్షేమ అధికారి కావ్య సోదరుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఐఎన్టీయూసీ నాయకులు. ఈ



కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు నాగేశ్వరరావు , సీతారామరాజు, రషీద్, మోహన్, రఫీ, అబ్రోస్, వినోద్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చదువుకు విలువ ఇవ్వండి..

## కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ (ఐపీఎస్)

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** "చదువుకు విలువ ఇస్తే భవిష్యత్తు అందంగాఆవిష్కరించబడుతుంది. విద్య విజయానికి మార్గం. కష్టపడి చదివితేనే విజయం సాధ్యం" అని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్,(ఐపిఎస్) అన్నారు. తెలంగాణ పాలీసెట్ ఎంట్రెన్స్ -2026లో 120/120 మార్కులతో రాష్ట్ర ప్రథమ స్థానం సాధించి సత్తుపల్లి ఖ్యాతిని రాష్ట్రస్థాయికి చాటిన స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థి



ఎం.డి.మహబూబ్ అర్భాజ్ అలీని బుధవారం వసుంధర ప్రశంసించారు. "పది తరాల పేదరికాన్ని ఒకే ఒక్క తరంలో పోగొట్టగల శక్తి చదువుకే ఉంది. చదువు మనిషిని సాధారణ స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చుతుంది. విద్యతో పేదవాడు కూడా ధనవంతుడు కాగలడని అని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, సమయపాలన, క్రమశిక్షణతో చదివితే జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు. అర్భాజ్ అలీ సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అభినందించారు. ఈకార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ,విద్యార్థి తండ్రి అఫ్జల్ పాల్గొన్నారు.